క్లుప్తంగా

దసరా ఉత్సవాల గోడపత్రిక విడుదల


గోడపత్రిక విడుదల చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల: చీడికాడ మండలం అప్పలరాజుపురంలో లలితాదేవి శరన్నవరాత్రోత్సవాలకు సంబంధించి గోడపత్రికను మంగళవారం తారువ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు విడుదల చేశారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు కమిటీ తెలిపింది. సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, మండల నాయకులు కురచా నారాయణమూర్తి, కురచా శ్రీను, గన్ని సత్యంనాయుడు పాల్గొన్నారు.

మహా పాదయాత్ర విజయవంతం చేయండి


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

రావికమతం: మహా పాదయాత్ర కరపత్రాలను కొమిర గ్రామంలో మంగళవారం జిల్లా నాయకులు ఎలుసూరి మాలిబాబు, ఘాటీలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాలకు సమాన ఫలాలు అందాలని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన మహా పాదయాత్ర తెలంగాణ రాష్ట్రం అలంపూర్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ కన్వీనర్ మంజేటి రాజిబాబు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలకు వేలం నేడు

చోడవరం రూరల్: సారా కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను బుధవారం వేలం వేయనున్నట్టు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ డి.సిహెచ్.జోగమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చోడవరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో సారా తరలిస్తూ పట్టుబడిన నిందితుల నుంచి రెండు మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి వేలంలో పాల్గొనేవారు ఉదయం 9 నుంచి 10 గంటలలోపు రూ.3 వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. వేలంలో పాడిన వారు అదే రోజు మిగిలిన మొత్తాన్ని, జీఎస్టీతో కలిపి చెల్లించి వాహనాలు పొందాలన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు


పోటాపోటీగా తలపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

మాకవరపాలెం: తామరంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగాయి. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, ద్వితీయ రూ.5 వేలు, తృతీయ రూ.4 వేలు చొప్పున బహుమతులు దసరా రోజున అందజేస్తామని నిర్వాహకుడు గంగిరెడ్ల నాయుడు తెలిపారు. ఇదే హైస్కూల్లో బుధవారం ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి.

విచ్చలవిడి సారాపై గిరిజన మహిళల ఫిర్యాదు


ఏఎస్‌ఐ బంగార్రాజుకు ఫిర్యాదు చేస్తున్న గిరిజనులు

నాతవరం: గిరిజన గ్రామాల్లో సారాను అరికట్టి తమ జీవితాలను బాగు చేయాలని గిరిజన మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుందరకోట పంచాయతీ శివారు తొరడ, కొత్తలంకలు, సుందరకోట గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు మంగళవారం నాతవరం పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. తమ ప్రాంతంలో సారా తయారు చేసి మైదాన ప్రాంతాలకు రవాణా చేస్తున్నారన్నారు. దీనికితోడు నిత్యం చిన్నాపెద్ద తేడా లేకుండా సారా తాగేసి తగాదాలు సృష్టిస్తున్నారని, పలువురు అనారోగ్యం పాలై మంచం పట్టారని వాపోయారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి సారాను నియంత్రించాలని డిమాండ్ చేశారు.


నాతవరం: జెడ్పీటీసీ అప్పలనర్సను పరీక్షిస్తున్న వైద్యులు, పక్కన ఎమ్మెల్యే గణేష్


నర్సీపట్నం: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


మాడుగుల: శంకరంలో రోగులతో వైస్ ఎంపీపీ రాజారామ్‌తో వైద్య సిబ్బంది


కె.కోటపాడు: చౌడువాడలో వైద్య సేవలు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్

పేదోడి ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన


బుచ్చెయ్యపేట: పెదపూడిలో విద్యార్థినికి విటమిన్ మాత్రలు వేస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట/రావికమతం/చోడవరం: పేదోడి ఆరోగ్యంగా ఉండాలన్న తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మంగళవారం బుచ్చెయ్యపేట మండలం పెదపూడి, రావికమతం మండలం గిరిజన పంచాయతీ కేంద్రం చీమలపాడు, చోడవరం మండలం భోగాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. వైద్య పరీక్షలు, మందులను తనిఖీ చేశారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా గ్రామాలకు కార్పొరేటు ఆస్పత్రి వైద్యులను పంపిస్తున్నారన్నారు. 33 మంది వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషలిస్టు వైద్యులతో శిబిరాలు నిర్వహించి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. పెదపూడిలో వైద్యులు సంధ్యారాణి, రమేష్, హిమబిందు 502 మందికి వైద్య సేవలు అందించగా, వీరిలో 14 మందికి మెరుగైన వైద్య సేవలకు ఎంపిక చేశారు. చీమలపాడులో 426 మంది రోగులను కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారులు సురేఖ, శ్రీరజని పరీక్షించారు. భోగాపురంలో 260 మందిని వైద్యులు పరీక్షించారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణ పర్యవేక్షించారు. ఎంపీపీలు దాకవరపు నాగేశ్వరిదేవి, గాడి కాసు, తహసీల్దార్లు వెంకటేశ్వరరావు, తిరుమలబాబు, ఎంపీడీవోలు సువర్ణరాజు, శ్యామ్‌సుందర్, సర్పంచ్ గోకివాడ వరకృష్ణ, ఎంపీటీసీలు రాము, కోటి భూలోక, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి చిరంజీవి, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, నాయకులు సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వరం

నాతవరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం అన్ని వర్గాల ప్రజలకు వరంలా మారిందని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. మంగళవారం చెర్లోపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి ఐసీడీఎస్ సిబ్బందిని అభినందించారు. సామాన్యులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించడమే సీఎం ఆశయమన్నారు. మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక అడుగు వేస్తే తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి రెండడుగులు ముందుకేసి సేవలందిస్తున్నారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స బీపీ, సుగర్, రక్త పరీక్షలు చేయించుకున్నారు. వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, సర్పంచ్ పైల శిరీషా, ఎంపీటీసీ మాకిరెడ్డి సంతోష్, ఆరోగ్య సురక్ష నియోజకవర్గం ప్రోగ్రామ్ అధికారి నేతల ప్రశాంతి, ఎంపీడీవో హనుమంతరావు, వైద్యులు ప్రసన్న, పద్మప్రియ, రాజేష్‌నాయుడు, 104 మేనేజరు వెంకట్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు మాకిరెడ్డి వెంకటరమణ, పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి జగనన్న నిండైన భరోసా

దేవరాపల్లి/కె.కోటపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిండైన భరోసా కల్పిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అన్నారు. దేవరాపల్లి మండలం బోయిలకింతాడ, కె.కోటపాడు మండలం చౌడువాడలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను మంగళవారం ఆమె పరిశీలించారు. అన్ని కౌంటర్లను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. బోయిలకింతాడలో గైనకాలజిస్టు చంద్రిక, జనరల్ మెడిసిన్ యోగి, జనరల్ వైద్యులు ఎస్.లలిత, డి.గోవిందరెడ్డి, హారిక 342 మందికి వైద్య సేవలందించారు. చౌడువాడలో 422 మందికి వైద్య సేవలందించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారులు నిర్మల, సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయా శిబిరాల్లో ఎంపీపీలు కిలపర్తి రాజేశ్వరి, రెడ్డి జగన్‌మోహన్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ బూరె బాబురావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, ఎంపీడీవో శచీదేవి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు కర్రి సూరినాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్లు కె.వి.రమణ, ఏటుకూరి రాజేష్, ఐసీడీఎస్ సీడీపీవో వి. మంగతాయారు, ఎంఈవోలు డీవీడీ ప్రసాద్, బి.పడాల్ దాస్, పంచాయతీ సెక్రటరీ జామి అప్పారావు, సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, రాజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాడుగుల: ఆరోగ్య పరంగా గ్రామీణ ప్రజలు అప్పులు పాలవకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టారని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. మంగళవారం శంకరం గ్రామ సచివాలయంలో సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను సందర్శించారు. వైద్యాధికారులు లీలాపాత్రుడు, ప్రసాద్‌పాత్రుడు, శ్రీకాంత్, రేవతి, కె.ఎం.నాయుడు 350 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ శీలం రమేష్, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, ఉప సర్పంచ్ ఆగరదేవి, ఎం. కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, ఎంపీటీసీ తుర్రే సత్యవతి, సచివాలయ కన్వీనర్ భూసర ఈశ్వరమ్మ, నాయకులు పడాల అప్పలనాయుడు, రక్షకుడు, పంచాయతీ కార్యదర్శులు ఆర్.నాయుడు, కోరుకొండ జగదీష్, చిరికి సంహాచలం, చీపురుపల్లి నాయుడు పాల్గొన్నారు.

మాకవరపాలెం: జగనన్న ఆరోగ్య సురక్షశిబిరంలో వేలాది మందికి వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. పాపయ్యపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ముసిడిపాలెం, బుచ్చన్నపాలెం, పాపయ్యపాలెం గ్రామాల నుంచి 347 మంది రోగులు హాజరయ్యారు. వీరికి స్థానిక వైద్యులతోపాటు స్పెషలిస్టు వైద్యులు పరీక్షించి మందులు అంజేశారు. మరో నలుగురికి మెరుగైన చికిత్సలు అవసరమని గుర్తించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంఈవో మూర్తి, ఎంపీటీసీ పైల భవానీ, నాయకులు పెట్ల భద్రాచలం, రుత్తల నాయుడు పాల్గొన్నారు.


మాకవరపాలెం: పాపయ్యపాలెంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ


గొలుగొండ: పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు

నర్సీపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేశారని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి అన్నారు. చెట్టుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఫ్యామిలీ డాక్టర్‌తోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఊరూరా నిర్వహించడంతో పేదలు ఆరోగ్య సమస్యల నుంచి బయటపడుతున్నారన్నారు. శిబిరానికి విచ్చేసిన రోగులకు వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, ఎంపీడీవో జయమాధవి, వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు నానాజీ, ఎంఈవో తలుపులు, పార్టీ నాయకుడు రాజారావు పాల్గొన్నారు.

గొలుగొండ: ఎర్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు శ్యాంమ్, మధుసూదన ఆధ్వర్యంలో 207 మంది రోగులను పరీక్షించారు. మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు వైద్య సేవలు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత పాల్గొన్నారు.

ప్రతిపక్షాలెన్ని జిమ్మికులు చేసినా మనదే విజయం

- ఆర్బీకే భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్


చెర్లోపాలెంలో ఆర్బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నాతవరం: ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మికులు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ధీమా వ్యక్తం చేశారు. చెర్లోపాలెంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో నాలుగు రోడ్లకు ఇరువైపులా రూ.20 లక్షలతో డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి దోహదపడతాయన్నారు. నియోజకవర్గంలో అన్ని సచివాలయాల పరిధిలో నూతన భవనాల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, ఏఎంసీ డైరెక్టరు అడిగర్ల నాయుడు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు శిరుసుపల్లి నర్సింగరావు, పైల పోతురాజు, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బవరపు వెంకునాయుడు, కార్యవర్గ సభ్యులు ఉలబాల శ్రీను, గుడపర్తి అచ్చియ్యనాయుడు, పి.కె.గూడెం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎ. వరహాలబాబు, ఏవో శైలజ, పంచాయతీరాజ్ జేఈ వెంకటేశ్వరమ్మ, సర్పంచులు మంకు సాంబమూర్తి, వేముల సూర్యనారాయణ, మిరపల వెంకటరమణ, జి.సోమన్నదొర పాల్గొన్నారు.

వాలాబులో ఒంటరి మహిళ పింఛన్‌పై విచారణ


వాలాబు విచారణ చేపడుతున్న ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సంతోషి నళిని

దేవరాపల్లి: వాలాబు పంచాయతీలో ఒంటరి మహిళ పేరిట అక్రమంగా పింఛన్ పొందుతున్నారంటూ గ్రామానికి చెందిన కొంతమంది ఇటీవల కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీవో సుబ్బలక్ష్మి ఆదేశాల మేరకు ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని మంగళవారం ఆ గ్రామంలో విచారణ చేపట్టారు. ముందస్తుగా సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి ధ్రువపత్రాలు తీసుకురాలేదని, రేషన్‌కార్డులో కుమారుడుతో కలిసి సదరు మహిళ ఉన్నట్లు గుర్తించామని ఈవోపీఆర్డీ తెలిపారు. విచారణ నివేదికను ఎంపీడీవోకు అందజేస్తామన్నారు. సర్పంచ్ పోడెల వరలక్ష్మి, పోడెల నాని, పోడెల బుజ్జి, పంచాయతీ సెక్రటరీ బి. శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గాదేవి నమోస్తుతే..

దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం దుర్గాదేవి పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నర్సీపట్నం దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం వద్ద లలిత పారాయణం విశేషంగా ఆకట్టుకుంది.

\- నర్సీపట్నం, దేవరాపల్లి, రావికమతం


నర్సీపట్నంలో లలిత పారాయణ కార్యక్రమం


రావికమతం మండలం కొత్తకోటలో గాయత్రీదేవిగా..


దేవరాపల్లి ఆంధ్రవీధిలో కాయగూరల అలంకరణలో


నర్సీపట్నం దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో గాయత్రీదేవిగా దుర్గాదేవి

భక్తిశ్రద్ధలతో శూలాల ప్రదర్శన

మాకవరపాలెం: భవానీ భక్తులు శూలాల ప్రదర్శనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక బీసీ కాలనీలో దుర్గామల్లేశ్వర అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం 50 మంది భవానీ మాల ధరించిన భక్తులు శూలాలు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నుంచి గ్రామంలోని అన్ని వీధుల్లోనూ దుర్గా శరణుఘోషతో తిరుగుతూ శూలాలను ప్రదర్శించారు. వీరికి మహిళలు, భక్తులు హారతులు పట్టారు.

నవ ఫలాలతో అభిషేకాలు

బుచ్చెయ్యపేట: దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సీతయ్యపేట దుర్గామల్లేశ్వర్ల అమ్మవారికి తొమ్మిది రకాల ఫలాలతో అభిషేకాలు నిర్వహించారు. వడ్డాది భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో దుర్గాదేవిని అన్నపూర్ణదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

వర్షభావ పరిస్థితులతో తెగుళ్ల ఉధృతి


వరిపొలాన్ని సందర్శిస్తున్న ఏవో విజయలక్ష్మి

రోలుగుంట: మండలంలోని కొవ్వూరు, రోలుగుంట తదితర గ్రామాల్లో వరి పొలాలను ఏవో ఎస్. విజయలక్ష్మి మంగళవారం సందర్శించి తెగుళ్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షభావ పరిస్థితులే తెగుళ్లకు కారణమన్నారు. దీని వల్ల పాము పొడ తెగులు(పాయ తెగులు) దోమ, తెల్లరేకు (ఆకు ముడత) ఆశిస్తున్నాయన్నారు. వీటి నివారణకు ఎస్పేటు 1.5 గ్రాములు, హెక్సాకొనజోల్ 2 ఎం.ఎల్, మోనోక్రోటోఫాస్ 1.6 ఎం.ఎల్ లీటరు నీటిలో కలిపి ఎకరానికి 200 లీటర్ల ద్రావణం పిచికారీ చేయాలన్నారు. పొడ తెగులు, అగ్గి తెగులు ఉన్నట్టయితే కొత్త మందులు టెయ్యికొనజోల్, అజాక్సీస్ట్రోబిన్ ఎకరాకు 300 మిల్లీ లీటర్లు లేదా టెయ్యికొనజోల్, ట్రైప్లాక్సీస్ట్రోబిన్ 160 గ్రాములు పిచికారీ చేస్తే 20 నుంచి 30 రోజుల లోపు తెగుళ్ల నశిస్తాయన్నారు.

మండల స్థాయి సమావేశం రేపు

మాడుగుల రూరల్: జైతవరంలో గురువారం ఉదయం 9 గంటలకు చీడికాడ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు విధిగా హాజరు కావాలని కోరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మంగళవారం సమావేశ స్థలాన్ని మండల నాయకులు సుంకర శ్రీనివాసరావు, కురచా నారాయణమూర్తిలతో కలిసి పరిశీలించారు.

నేటి నుంచి ప్రతిష్టాపనోత్సవాలు

గొలుగొండ: చోద్యంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గ ఆలయంలో బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరవుతారని కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్ర శెట్టిబలిజ సంఘం డైరెక్టర్ బొందల రాజు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్మించారు.

చిన్ననాటి స్నేహితుడికి ఆపన్న హస్తం


స్నేహితుడికి నగదు అందజేస్తున్న సన్యాసిపాత్రుడు, పూర్వ విద్యార్థులు

నర్సీపట్నం: చిన్ననాటి స్నేహితుడికి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆపన్న హస్తం అందించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1976–79లో చదువుకున్న పూర్వ విద్యార్థుల్లో ఒకరైన తిరుమలనేడి రామనారాయణ ఆర్థికంగా చితికిపోయాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థుల అసోసియేషన్ వ్యవస్థాపకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, కర్రి రామ్‌గోపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ జీకే కుమార్‌బాబు, పిల్లా వెంకటేశ్వరరావు, టి.సత్యంనాయుడు. ఎస్.ప్రేమాకర్ రూ.25 వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తమతో చదువుకున్న రామనారాయణ వ్యాపారంలో నష్టపోయి ఆర్థికంగా చితికిపోవటం బాధకరమన్నారు. ఆర్థికంగా చితికిపోయిన వారందరికీ అసోసియేషన్ నిధి నుంచి కొంత సహాయం అందిస్తున్నామన్నారు.

తక్షణ సాయం అందజేత


వెంకటలక్ష్మికి నగదు అందిస్తున్న సర్పంచ్ అప్పలనాయుడు, వీఆర్వో శ్రీనివాసరావు

రోలుగుంట: కుసుర్లపూడి గ్రామానికి చెందిన అంబటి వరలక్ష్మి(48) మృతి చెందడంతో ఆమె కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10 వేలు సర్పంచ్ మద్దు అప్పలనాయుడు, వీఆర్వో బి.శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. మృతురాలు డ్వాక్రా సంఘం సభ్యురాలు కావడంతో వైఎస్సార్ బీమా వర్తించింది. ఈ మేరకు ఆమె కుమార్తె కొత్తల వెంకటలక్ష్మికి ఈ మొత్తం అందించారు.

20న నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

- విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లతో క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి విచ్చేస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరయ్యేలా పార్టీ మండల నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, రుత్తల సత్యనారాయణ, గజ్జలపు మణికుమారి, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం మండలాల అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, నాగేశ్వరరావు, లెక్కల సత్యనారాయణ, రుత్తల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్లు తమరాన శ్రీను, శానపతి వెంకటరత్నం, సిహెచ్.వెంకటరమణ, టైన్ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు పాల్గొన్నారు.

సమిధ విద్యా కేంద్రం ప్రారంభం


బుక్‌లెట్‌లను అందిస్తున్న విప్ ధర్మశ్రీ

రావికమతం: గిరిజన గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు గానూ సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ములకలాపల్లిలో వయోజన విద్యా కేంద్రాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. కోల్‌కతా రోటరీ ఇండియా లిటరసీ మిషన్ సహకారంతో ఈ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. మారుమూల గిరిజన గ్రామంలో ఇటువంటి వయోజన విద్యా కేంద్రం ఏర్పాటు కావడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. చిత్తశుద్ధితో కేంద్రం నిర్వహించి గిరిజనుల అభిమానాన్ని చూరగొనాలని నిర్వాహకులకు సూచించారు. వయోజనులకు విద్యా కిట్లు అందించారు. కార్యక్రమంలో రోటరీ ఇండియా ప్రతినిధి శ్రీకిషోర్, సమిధ సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, ఎంపీపీ పైల రాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, సర్పంచ్ వంజరి గంగరాజు పాల్గొన్నారు.